# ధర్మసాధని

[బ్రాహ్మసాధనాశ్రమ పక్షమున ప్రతిశనివారము ప్రకటింపబడును.]

ధర్మంచర । ధర్మాత్ పరం నాస్తి । ధర్మః సర్వేషాం భూతానాం మధు.

సంపుటము ౮. | కాకినాడ:—శనివారము, అక్టోబరు, ౧౫, ౧౯౨౧. | చందా సం॥ రు ౩.

సంచిక ౪౧. | | విడిసంచిక అ ౧.

## ఓమ్.

ప్రేమ జూపుము పుత్రునిమీద పాప
ములను జేయుచు చెడితిని కలుష హృదయు
డైతి దుష్పథవర్తన మబ్బె నెటుల
నిన్ను జూతును శిక్షించి నన్ను బ్రోవు.
కాలువలు గట్టె కన్నీరు కదలె నోడలు
పాప భరమునఁ గ్రుంగితి భయమువలన
దిక్కు దోచదు రక్షక! దీను జేరి
దుఃఖశాంతినిఁ గూర్పుము దురితహరణ!

వే. వెం.

---

## నిజమైన ప్రార్థనము.

——o:o:o——

పరమేశు మదినెంచి ప్రవిమల భక్తితో
పలుకుచు నైనను బాడుచు నైన
మదిలోని భావంబు మాలిన్యమును వీడి
మంచిమాటల గాని మౌనమున గాని
విశ్వాసమును గల్గి విశ్వనిలయుని వేడ
అడిగిన నిచ్చునని పిలచిన పల్కునని
వెదకిన చిక్కునని తట్టిన తెరచునని
తలపులనుండుచు దయతోడ బ్రోచుచు
తద్దయు ప్రేమతో దండ్రివలె గాచునని
నమ్మకముంచుటే నిజమైన ప్రార్థనము
చిన్నబిడ్డలు చేయు చిన్నారి ప్రార్థనలు
పామరు లొనర్చెడి పొడుగైన ప్రార్థనలు
స్త్రీలు గావించెడి సరళమగు ప్రార్థనలు
పండితు ల్పల్కెడి భావపూరిత మయిన
పాపులు జేసెడి పరితప్తము లయిన
భక్తులు సల్పెడి ప్రేమ పూరితమయిన
దుఃఖితులు కార్చెడి కన్నీటి ధారలును
విశ్వాసపరు లొల్కు నానంద ధారలును
ఇంపుతో గొనునట్టి ఈశ్వరుని యెదుటను
నన్నియును సమమౌను నెంచి చూడగను
సృష్టి నియమంబులను మీరుటకు గాని
గొంతెమ్మ కోరికల గోరుట గాని
ఇరుగు పొరుగుల వారి కిక్కట్టులను గాని
కోరంగ రాదెపుడు కౌతుకంబున కైన
మనయిష్ట మగునటుల నీశ్వరుని నడిపింప
మంచి ప్రార్థనమునకు మరి లక్షణము కాదు
సర్వకాలములందు సర్వశక్తుని వేడి
సకల కార్యంబులను స్వామిసన్నిధిఁ జేసి
సర్వమంగళుడగు స్వామియిచ్చను దెలిసి
సకల స్థితులందును సద్భక్తి మెలగుటే
సరసమగు ప్రార్థనము సంతోష దాయకము
శరణంబు జొచ్చుటే శాంతి గను సాధనము.

ఇ. సు. కృ.

---

# రామతీర్థుని నీతులు.

——ooo——

స్వభావ సంపూర్ణ సత్యములు సమధిక సంపన్నములయ్యు కొన్ని ప్రబల హేతువులచే చక్కని వ్యాప్తి బడయకుండును. లోకులు మూఢు లగుదురు. విద్యుల్లతవలె వారి యాత్మశక్తి విజృంభింప దగియుండియు నడవిగాచిన వెన్నెల చందమున కళావిహీనము బొందును. వ్యక్తి స్వభావులగు మహనీయు లవతరించియు ద్రొక్కబడుదురు. నైతిక నిబంధనలు లోకము నొకప్పుడు బిగబట్టగా నంతయు మారి తేజో స్వరూప సూత్రములు గ్రహింపబడును. ఇది పరమరహస్యము. అందరికి మెలకువ వచ్చును. అప్పుడు సత్య సిద్ధాంతములను వీనుల విందుగా విందురు. నోళ్ళకింపుగా చవిగొందురు.

కృషీవలునిచే భూమి దున్నబడగా విత్తబడిన కొన్ని దినములు వరకు విశ్రాంతి కలుగవలెను. సూర్యరశ్మిగాని యధిక వర్షాపాతముగాని ఫలప్రదము గాదు. మొలకెత్తి నిలువశక్తి గలిగి పెరిగిన తర్వాత ప్రబల మారుతము గూడ చెట్టును భయపెట్టకుండును. దాని ఫల మావల మనకు తెలియును. నిలుకడమీద సత్యముయొక్క విలువ, తెలియ గలదు.

భూమిని గుప్తంగ జేయుటకు గాదు. కొంతకాల మణగియున్నను మరల దలయెత్తును. దానియొక్క యాయుస్సు పెక్కేండ్లు గదా? చిరకాలానంతరము సత్యము బయట పడనిమ్ము. కొన్ని యేండ్ల లోపుననే దానియొక్క విలువ తగ్గదు.

సత్యమనునది యగ్నిపర్వతములందూరు జలము వలె నూ: ప్వమాణవ హృదయముల నాకర్షింప గలిగినది.

మేఘపంక్తుల వరకు వ్యాపించిన పర్వత శిఖరముల నుండి యెప్పుడో యొకప్పుడు నదీ ప్రవాహములు బుట్టగా వానియొక్క ప్రయోజనము వేనవేలేండ్ల వరకు లోకమునకు దెలియుచుండును గదా! సత్యమొకప్పుడు ప్రారంభము కాగా దానియొక్క ప్రామాణ్యము నిత్యము దెలియుచుండవలెను.

వరిపొలమునందు ఒక మొక్క ముదిరియుండిన పొల మందలి మొక్కలన్నియు ముదిరియుండవలెను. ఆకురాలు కాలమున చెట్టునందలి యొక పత్రము భూమిమీద పడినచో శీఘ్ర కాలముననే తక్కినవి కూడ పడవలెను. ఒక సత్యాశయము మనుష్యుల గుంపులో నొక్కనియందు పుట్టగా నట్టిరూపమే యన్యుల యందుండవలెను. ఒకడు నట్టి బంధములతో కట్టబడి యుండునో యట్టి బంధముల వలననే తక్కిన వారుకూడ నుందురు. అనతికాలముననే సత్యఫలము పరిణమించి యందరికి ప్రయోజనకరముగా నుండవలెను. ఒకని యారోగ్య సదభిప్రాయము జనింపగా దానిని దాపక ప్రచురణ చేయవలెను. గర్భవతి యగు తల్లి తన బిడ్డయొక్క పుట్టువును మరుగుసేయ గడగునా?

గీ॥ ముదము తోడనె ఱెక్కలు గదలుచుండు
ముదము తోడనె పందిరము మ్రోయుచుండు
మెదలగాకుండ బంధము మెఱయుచుండు
ఆజ్ఞ నిరసన మెంతయు హానికరము.
వాని వృత్తులయందు నత్యంత ముదము
తండ్రి గూర్చెను వలయును దనివిబొంద
దోసగు లెన్నడు దమలోన బొసగరాదు
దౌష్ట్యమడుగంట హర్షము దనరగలదు.

ప్రాణములేని శవమందు విషము కొలదిగానున్నను దాని వలన లోకమున కుపద్రవము మిక్కుటముగా గలదు. శవములు పెక్కు మన కక్కరలేదు. బ్రదికిన వారు మనకు గావలెను. ఊపిరి యుండువరకు నుత్కృష్ట జీవనము సంపాదింప గడగుదము.

చెట్టులను నాటగనే పండ్లను గోయవలెనని యనేకులు ప్రయత్నపడవచ్చును. అది యట్లు సంభవింపనేరదు. నానక కబీరులు తమ జీవితముల నెరువుగా నుపయోగించి చెట్లను గాపాడగా వారు పరలోకమున జేరిన తర్వాత గదా లాభములు గలిగినవి?

ఉత్సవదినములందు మందుగుండులను మనము ప్రేల్చెదము. మన యుత్సాహము కొన్ని గంటలు మాత్రముండును. వివిధ దీప్తులు చండరుచులుగ దోచినను ప్రయోజనము లేదయ్యె. మిణుకు మిణుకుమని మెఱయు మైనపువత్తి యెక్కువ కాలము వెలుగగా మనము తృప్తి పడనగును. సత్యోక్తులు మెఱసెనని యిటునటు నొయ్యారముగ గులుకక సదా మన యెట్టయెదుట గనుపించునట్లు వర్తిల్లవలెను.

గీ॥ భూమి సూర్యుని చుట్టును బోవునపుడు
మబ్బు లడ్డము వచ్చుట మఱచి మిగుల
పూన్కి తోడను బోవును బుడమి ప్రజలు
సొట్ట దోవలఁ బోవుటఁ జూడనగునె?

బలహీనతవలన మరణము కలుగును. బలమువలన వృద్ధిగల్గును. సత్యమునకు బలముగలదు. దానిని వచించువానికి దాని విలువ తెలియును. ఆయుధపాణులగు నధికారులు సత్యము నెదుట వడకుదురు. దానిని యుదాహరణముగ జేసికొని బలవంతులమై ప్రచండులుగ మనము ప్రబలవలెను.

కొందఱు సత్యాచరణ మొనర్చి దైనిక కృత్యములందు పరాజయము నొందక జయశీలురగుచున్నారు. సత్యము పెన్నిధిగ వారికి దోచినది. దానిని పోగొట్టుకొనరు. పరమ జనకుడు వారి మొఱల నాలించి వారి కీయదగునవి ప్రేమతో నొసగుచుండును. సత్యము యొక్క సూక్ష్మత హృదయ మెఱుగవలెను. మన యొడలికి దానికి సంబంధముండదు. మన యాచరణకు మాత్రముండును. మూఢులు దీనిని చక్కగా నెఱుగవలెను.

సత్యము వలని సత్కర్మలను బొందని మన శరీరములు తోలుతిత్తులై చెప్పులు కుట్టుటకు యోగ్యములుగ నుండును. సన్న్యాసులు నయితే మాపని చేయదగినవారలే. సమస్త సన్మంగళములను

కారణముగ దోచు నీ సత్యము పరమోత్కృష్టమగు జాతీయతను గులీనతను గలిగియున్నది. ఈ జాతీయత యొక్క వృక్షశాఖలు స్త్రీ పురుషులు. వీరు విద్యాభ్యాసమును బడసి కీర్తికాములు కావలెను.

దేశముయొక్క రుచులకును సత్యమునకును సంబంధము లేదు. సంఘ సంస్కర్తలీ విషయమును గమనించి సంహారణమును గాంపక సత్య సంస్కార మొనరింపవలెను. అధికారపిశాచా పీడితులగువారు వినకున్న బోయె గాని కల్మషము లేని బాల హృదయములు మాత్రము సత్యము వంకకు దిరుగును.

స్త్రీలును బాలురును సూర్యరశ్మిని చంద్రకాంతుల ననుభవించి గాలిని పీల్చు హక్కు సహితము కలవారై యుండగా విద్యాగంధము నిగమోక్తులు వారి నేల నావహింపజనదు?

తెల్లవారగా చినుకులు ఆకులమీద గుమిగూడి సూర్యుని యొక్క యాగమనము నిరీక్షించుచుండి యతని రాకవలన సొంపుడంగి యదృశ్యమగును. విరోధులు వేనవేలుగ రేగవచ్చును. భయపడరాదు. నిశ్చింతతో కాలప్రవాహము వెంట గొట్టికొనిపోవుచుండవలెను. సత్యమను భానుని రాకచే వారెల్ల పరాజితులగుదురు. నిర్మల సత్యరశ్మి యప్రతిహతముగా ముల్లోకములందు వ్యాపించి పరమ జీవనము నెలకొల్పును.

శత్రువులు మిత్రులగుదురు. బంధువులు కలియుదురు. జాతి వివక్షత నశియించును. సత్యము కొఱకు పాటుపడవలెను. సత్యమును దెలిసికొనవలెను. సత్యమునందు జీవితము యొక్క పరమావధిని గాంచవలెను. ఈశ్వరుడు సత్యమునందు వెలయుచున్నాడు. అతని బొందుడు.

వే. వెం.

---

## మహమ్మదు.

—:o:—

ప్రభు సత్తముడగు మహమ్మదు న్యాయమూర్తియై ప్రజానురంజకముగ ప్రభుత్వము సేయుచు నొక్కనాడు సింహాసనమునం దుపవిష్టించి యుండ యపచారము గావింపబడిన నరు డొక్కడు తొట్రుపడుచు భయ భక్తి వినయములు ముప్పిరిగొన సాగిలపడి,

“ నరేంద్ర చంద్రమా! దుష్టుడొకడు నాయింటం జొచ్చి దోపిడిసేయుచున్నవాడు. నా యాలు బిడ్డలు రోదనము చేసెదరు. శిష్టసమితిని రక్షింపగల నీ యౌదార్యమును నేడు ప్రకటించి యార్తిని దీర్పుము. విషమసంకటముల నుండి తప్పించుట ప్రభుధర్మము ” ని సందర్భోచితముగా వక్కాణించి ప్రక్కను దొలిగి దౌష్ట్యమును గూర్చి యొక విపులోపన్యాసమును గావించెను. తానిచెంత కరుగుచుండిన నతినిజూచి యాదుష్టుడు బెదరించి ప్రాణముల దీయుదునని యుత్కర్ష తో వచించెను. ఆకలిడప్పు లొకవంక మన స్నేహితుని గాసిపఱచి మఱియొక వంక యిల్లుగుల్లయయ్యెనను విషాదసాగరమున ముంచెను.

చెలికాడు ప్రభుని యానతిమీద మఱలెను. మహమ్మదు వానికి మధురాహారము లొసగి సంతుష్టిపఱచి దుర్మార్గుని బో జేయుదునని వాగ్దానము చేసె.

మహమ్మదు పుత్రులు క్రీడాపరాయణులై స్వేచ్ఛను వర్తనము మరిగి లెక్కకు మిక్కిలియగు నక్కథలు దెచ్చిపెట్టుచుంటచే నొక్కడా యపచారము గావించియుండ నోపునని సందేహించి గృహదీపులను మాయించి యువతీలలామల బయటికి బోజేసి యొక్కపెట్టున పుత్రవివక్షతను జూపక కూళని సవనుదము నేసి మంగళమయునకు నమస్కరించి“ పుత్రుడు గాని యన్యుడు గాని సమశిక్షార్హుడగును. భేదబుద్ధి విప్లవ హేతువు. పితృవాత్సల్యముచే నతని మన్నింపనేర ” నని జిజ్ఞాస చేసికొనెను.

ఆహా! ఆ మహాత్ముని హృదయ మెంత విశాలమైనది? న్యాయశీలత యెంత గభీరమయినది? వాక్కుల గాక కార్యముల జూపెగదా యాధరాతలేంద్రుడు నిజధర్మపరాయణత్వమును.

వే. వెం.

---

## బ్రహ్మచెముడు.

—ooo—

### పశువులకు మేతగా ఉపయోగించుట.

చెన్నపురి ప్రచురణ సంఘ ప్రకటన నుండి భాగము:—

కరువుకాలములో గడ్డి దొరకనపుడు, పశువులకు బ్రహ్మచెముడు మేతగా వేయవచ్చును. కమ్మరివాళ్ళు ఉపయోగించే కొలిమితిత్తితోగాని, రోటరీబ్లో అర్, అనే సాధనముతోగాని, పెద్దమంట వచ్చేటట్టు చేసి, ఆమంటలో బ్రహ్మచెముడు మట్టలు కాల్చితే, వాటి ముళ్ళు ముందుగా కాలిపోవును. తరువాత ఆమట్టలు చిన్న చిన్న ముక్కలు చేసి పశువులకు మేతగా పెట్టవచ్చును. పశువులకు బ్రహ్మచెముడు అలవాటుచేసి తినిపించుటకు ఓపిక పట్టుదల చాలా ఉండవలెను. బ్రహ్మచెముడు అంతగా మంచి ఆహారము కాదు గనుక బలముకొరకు కొంచెము పత్తిగింజలు కూడా కలపడము అగత్యము. బొంబాయిలో చేసిన శోధనలున్ను, ప్రయోగములున్ను బొంబాయి అగ్రికల్చరల్ డిపార్టుమెంటువారు సవిస్తరముగా ౧౯౨౦ వ సంవత్సరపు ౯౩ వ బులెటినులో ప్రకటించి తెలియచేసినారు. అటువంటివి బళ్ళారిలో కొద్దిరోజులక్రిందట చేసినారు. పశువులు బ్రహ్మచెముడు తిని శీఘ్రకాలములోనే వృద్ధిపొందుతవని రుజువు చేసినారు.

---

సత్యమేవ జయతే

# ధర్మసాధని

శనివారము, అక్టోబరు, ౧౫, ౧౯౨౧.

## ధర్మావిర్భావము.

———o:o:o———

ఈశ్వరానుభవమునందు విదితములగు వివిధాంశముల సముదాయమె ధర్మము. ఈశ్వరుడు అనంతుడు. మనుష్యు డాతనిని గూర్చి యెంత తెలిసికొనినను ఇంకను తెలిసికొన వలసినది అపారము. ధర్మము ఏ కాలమునందును ఎవని కృషి మూలముననను పరిపూర్ణత గాంచుట యసంభవము. ధర్మము దినదిన ప్రవర్ధమాన మగుచు చిరనూతనశోభతో వెలుగొందును. ధర్మమంతయు తెలిసిన జ్ఞానిలేడు. జ్ఞానియను పేర ప్రసిద్ధిచెందిన ప్రతి మహనీయుడు తనకు తెలిసినది అత్యల్పమనియు తెలియ వలసిన దానికి మేరలేదనియు నుడివెను. సర్వము తెలియుసను వానికి ఏమియు తెలియదు. తెలియదను వానికె తెలియును. నక్షత్రము లెన్ని చెప్పలేనను వానికి నక్షత్రముల సంఖ్యను గురించి సరియయిన యభిప్రాయము కలదు. అవి యిన్నియని చెప్పగలవాడు అవి యసంఖ్యాకులని యెరుగడు. మన దృష్టియొక్క బలమును బట్టి మనము లెక్కింపగల నక్షత్రముల సంఖ్య మారును. ఈశ్వరుని గ్రహించు శక్తి హెచ్చిన కొలది ఆతనిని గూర్చిన జ్ఞానము పెరుగును.

* * *

ధర్మము ఒక్కటియె. కాని ధర్మమును అన్వేషించువారు పలువురు. వారెల్లరకి తెలిసికొను శక్తి సమానముగ నుండదు. శక్తి భేదముచే అనుభవ భేద మేర్పడును. ధర్మము లనేకములని వ్యవహరింప బడును. ఎందరు మానవులు గలరో అన్ని ధర్మములు కలవని చెప్పవచ్చును. ఇటీవల గాంధిమహాత్ముడు ప్రకటించినటుల అందరు తమతమ మత విశ్వాసముల ప్రకటించుచో, ఏ యిద్దరి మతములు పూర్తిగ నేకీభవింప జాలవని కనుగొందుము. ఒక పేరుతో, ఒక సంప్రదాయము ననుసరించి, ఒక శాస్త్రముపై నాధారపడి, వ్యక్తపరుపబడిన యభిప్రాయము లందును వ్యత్యాసము తప్పక యుండును. ఒక్క గురువు నాశ్రయించిన వారికిని ఏకాభిప్రాయము లుండవు. మనస్సు మట్టి ముద్దగాదు. ఒక అచ్చున ఒక మోస్తరుబొమ్మలు వేనకువేలు తయారగును. కాని ఒక శిక్షతో ఒక్క విధముగు శిష్యులు తయారగుదు రనుకొనుట భ్రమ. ఎవరి ధర్మము వారిదె.

* * *

ఈ లెక్కలేని ధర్మములు పరస్పర విరుద్ధములు గాక పరస్పరాన్వయము గలవి. ఒక్క ధర్మమె భిన్న దృక్కులతో, భిన్న దిక్కులనుండి పరిశీలించు వివిధ మనస్సులందు వివిధముగ ప్రతి ఫలించును. ప్రతి ఫలించునది యొక్కటియె గాన ప్రతిబింబములందు ఎన్ని భేదము లున్నను మూలరూపము ఒక్కటిగనె గాన్పించును. భేదములు ధర్మముయొక్క భిన్నముఖములు, భిన్నాంశములు, భిన్న శ్రేణులు. విశాల మనస్కులు వానినెల్ల చక్కగ సమన్వయ పరతురు. చిరకాలమునుండి ప్రకాశించుచున్నది, ఒక్క ధర్మమె యని నిరూపింతురు. రామమోహనుడు అట్టి మహాకార్యమునె గావించెను. ఆతని కృషి నానాటికి ఫలవంత మగుచున్నది. ఎన్ని యుదారోద్యమములు బయలు దేరుచున్నవి! ధర్మ సమన్వయమున కెంత ప్రయత్నము జరగుచున్నది! సనాతన హిందూధర్మము పేర గాంధి మహాత్ముడు తన మతముగ . నిటీవల వెల్లడించినది ఎట్టి యైక్యభావము, ఎట్టి సమరసభావము, ఎట్టి యుదారభావము నేడు ధర్మ ప్రపంచమున విజృంభించుచున్నదొ చాటుటకు మరియొక నిదర్శనము.

* * *

ధర్మావిర్భావము విచిత్రము, పెక్కురీతుల. ప్రతి వ్యక్తియందు ప్రతి దేశమునందు భిన్న భిన్న రూపములు దాల్చును. ఆ బాహ్యరూపములందు సమత్వము తేజూచుట సృష్టి వైచిత్ర్యమునకు, విలాసమునకు అడ్డు పెట్టుటయె. అది యస్వాభావిక కార్యము; సఫలత గాంచదు. ధర్మము జాతీయముగనె ఆవిర్భవించును.

———

# దేవయాన పథము.

—:o:o:o:—

శ్రీ పండిత సీతానాథ తత్వభూషణ్ గారి ధర్మప్రసంగ సారాంశము:

ఉన్నత ఆధ్యాత్మిక సత్యములు తమకు తెలియవని యొప్పుకొని క్షత్రియుల వద్ద జ్ఞానోపదేశము పొందిన బ్రాహ్మణులు గలరని ఉపనిషత్తులందు అనేక ఉదాహరణములు గలవు. బ్రాహ్మణులు కర్మకాండ యందు మునిగి యాధ్యాత్మిక శక్తిని గోల్పోవుటయు, వారి యంతగ కర్మాడంబరమున తగుల్కొనని క్షత్రియులు ఉన్నత ధార్మిక సత్యములను కనుగొనుటకు అవకాశము కలిగి యుండుటయు తటస్థించెను. కౌషీతకోపనిషత్తులో మొదటి యధ్యాయమున అట్టి యొక దృష్టాంతము కానబడును. గార్గ వంశమునకు జెందిన చిత్రుడు ఒక గొప్ప జ్ఞానియై యుండెను. ఆతడు క్షత్రియుడు; బహుశా రాజుకూడ నైయుండవచ్చును. ఆతడు తన పురోహితుడగు అరుణిని పిలిచి యజ్ఞమును జరిపింపుడని గోరెను. అరుణి అందునకు తన కుమారుని శ్వేతకేతుని పంపెను. "నన్ను భద్రపరచగల రహస్యస్థలము ప్రపంచమున నెచ్చటనైన గలదా? లేక అట్టిప్రపంచమునకు గొంపోగల మార్గ మేదైన గలదా?" అని చిత్రుడు శ్వేతకేతుని ప్రశ్నించెను. తనకు తెలియదనియు తన గురువును తండ్రియు నైన అరుణిని అడిగెదననియు శ్వేతకేతుడు బదులుజెప్పెను. అరుణికి కూడ తెలియదయ్యెను. కాని ఆతడు గర్వము పెట్టుకొనక తన కావిషయము నెరిగింపుడని చిత్రుని వినయముతో ప్రార్థింప, 'నీకు గర్వములేదు కావున బ్రాహ్మణ గౌరవమునకు తగుదువు. ఆ విషయము నీకు సవిస్తరముగ నెరుకపరచెదను' అని చిత్రు డాతనితో నుడివెను. చిత్రుడు అరుణికి బోధించినది వేదాంత పరిభాషయందు 'దేవయాన పథము' అని పిలువబడును. దానికి దేవతల మార్గము అని అర్థము.

మన ప్రపంచమున కావల వాస్తవముగ దేశబద్ధమయియుండు నొక త్రోవకే ఆపేరు కలిగెనని సామాన్య వేదాంతులు విశ్వసించెదరు. కాని వారి యూహలతో సంకుచితము జెందని మనస్సుతో విచారించు వారికి ఈశ్వర సంయోగము నన్వేషించు ప్రతి మానవాత్మ యిహమున గాని పరమునగాని తత్సంయోగపూర్వము పొందవలసిన శ్రేణీ విభాగమును సూచించు వివరమె యది యని తోచక మానదు. అది యెద్దియన:

వాయులోకమునకు, ఆదిత్యలోకమునకు, వరుణలోకమునకు, ఇంద్రలోకమునకు, ప్రజాపతి లోకమునకు ఆవల బ్రహ్మలోక మార్గము కలదు. ప్రతి వ్యక్తియు బ్రహ్మలోకము చేరుటకు పూర్వము నాలుగు శ్రేణులు దాటవలసి యుండును. మొదటి శ్రేణి అరోహ్రదము. అచ్చట స్థిరుడై నిలచినేని ౫౦౦ దేవతలు వానిని సమీపించి దుస్తులు, ఫలపుష్పాదులు ఒసంగి బ్రహ్మాలంకరణములతో నలంకరించెదరు. రెండవ శ్రేణి ముహూర్త యష్టులు. అవి తొలగిన పిమ్మట మూడవ శ్రేణి యగు విజరానది వచ్చును. అది దాటిన తరువాత నాల్గవ శ్రేణి యయిన ఇహావృక్షము ఉండును. అదియు గడిచిన పిదప భక్తుడు బ్రహ్మగంధము నాఘ్రాణించును. తుదకు బ్రహ్మరసమును గ్రోలుచు బ్రహ్మ లోకమును సమీపించును. అప్పుడు వానియందు బ్రహ్మతేజము ప్రజ్వరిల్ల, ద్వారపాలకులు ఇంద్రుడు, ప్రజాపతి వానికి దారి నిచ్చెదరు. అంతరతమ గృహమగు విభువును చేరి బ్రహ్మ యశస్సుతో సంపూరితు డగును.

దీనిభావము కరతలామలకము. భక్తుడు అనంత బ్రహ్మోపాసకు డగుటకు ముందుగ వాయువు, ఆదిత్యుడు, వరుణుడు, ఇంద్రుడు, ప్రజాపతి మొదలగు పరిమిత దేవతోపాసనను నతిక్రమించి అరిషడ్వర్గమును జయించి పరిశోధనా సమయములందు నిశ్చలత వహించి నిరంతర యాపనోత్సాహము బడసి ఐహిక దృష్టిని వీడి తనకు ముందరుదెంచిన సిద్ధులు స్వాగత మొసంగుచుండ నిరాటంకముగ బ్రహ్మ సముఖమును జేరును.

---

# బ్రాహ్మ సమాజము.

—o:o:o—

గుంటూరు.

మా యువజన భ్రాతృసమితి పక్షమున రామమోహనరాయుల వారి ౮౮ వ వార్షికోత్సవము సెప్టెంబరు నెల 27, 28 తేదులయందు జరుపబడినది.

27 వ తేదిన గోగులపాటి వెంకయ్యగారి గృహమున శ్రీయుత పాలపర్తి నరసింహంగా రుపాసన సలిపి, ఆధ్యాత్మిక ఉపాసనకును జీవితమునకును గల సంబంధమును గూర్చి ప్రసంగించిరి.

28 వ తేదిన సాయంకాలము ౬ గంటలకు శ్రీకృష్ణ దివ్యజ్ఞాన సమాజమందిరమున మహారాజశ్రీ న్యాపతి హనుమంతరావుగారి అధ్యక్షత క్రింద నొక సభ గావింప బడెను.

వింజమూరి రంగాచార్యులు, యస్. వి. రాఘవాచార్లు, పాలపర్తి నరసింహంగార్లు, తదితరభిమానులును ప్రసంగించిరి.

సభ జయప్రదముగా జరుపబడెను.

పెద్దాడ సత్యనారాయణ,
కార్యదర్శి.

---

## బరంపురం బ్రహ్మసమాజము.

౧౯౩౧ సం॥రం సెప్టెంబరు నెల తే ౨౭ది మంగళవారం నాడు గంజాం జిల్లా బరంపురం బ్రహ్మసమాజము వారు శ్రీ రాజర్షి రామమోహన రాయలవారి ౯౮వ వర్ధంతికోత్సవము జరిపించిరి. సాయంకాలము బ్రహ్మోపాసనా మందిరములో ౧౦-౩౦ లకు బహిరంగసభ కె. కల్యాణస్వామిగారి యాజమాన్యము క్రింద జరిగినది.

ప్రప్రథమమున రొక్కం బాలకృష్ణారావుగారు ఈశ్వర ప్రార్థన గావించిరి. తరువాత నాభి జగన్నాథరావుగారు ‘రామమోహనుడు—జాతీయత’ అను విషయమును గూర్చి ముచ్చటగా నుపన్యసించిరి. కొన్ని అనివార్యములగు కారణములచే మిగిలిన వక్తలు మాట్లాడనందున అగ్రాసనాధిపతిగారు జగన్నాథరావుగారి యుపన్యాసములోని కొన్ని అభిప్రాయ భేదముగల విషయములను చర్చించుచు, ‘రామమోహనుడు—స్త్రీలు’ అను విషయమును గూర్చి మాట్లాడి వారి అధ్యక్షకోపన్యాసమును ముగించిరి.

చివరకు జయగానముతో సభ ముగింపునకు తేబడెను.

సమాజ మెంబరు.

---

## దేశీయ ప్రార్థన సమాజము.

ఈ సమాజ స్థాపకులగు చేవూరు మునీశ్వరయ్యగారు యీ దసరా దినములలో రేణిగుంటకు సమీపం కరకంబాడియను గ్రామములో ఉషా సంకీర్తనమును, మద్దెల రోసయ్యగారి యింట నొక కుటుంబ ప్రార్థనమును గావించిరి. తిరుపతిలో నొక బజా రుపన్యాసమును, చిత్తూరిలో మూడు ఉపన్యాసములను జరిపిరి.

విజయదశమినాడు మైలాపూరిలో (మదాసు) కారొనేషన్ కమర్షియల్ హాలు చంద్రయ్య సెట్టిగారి యింట ప్రార్థన జరిపి వారి పౌత్రునకు అక్షరాభ్యాసము చేయించిరి.

మునీశ్వరయ్య.

---

# లేఖలు.

## దేవాలయముల మీద బూతుబొమ్మలు.

దేవాలయముల మీద బూతుబొమ్మ లేలకో? యని మా మిత్రులలో నొకరు వెనుక ప్రశ్నించినారు. యేలన,

దేవతాదర్శనార్థమై బోవు ప్రతి మనుజుడు ఆ వింతబొమ్మల వైపునకు జూచు నెడ “ ఛీఛీ ” యీ సంసార దుఃఖాబ్ధినం దెంత నీచులాశించ నింతకు మించు లాభ మిసుమంతయు లేదని గ్రహించి విరక్తిజెంది నిర్మల హృదయులై దేవతాదర్శన మొనరించి తరించగలరని యెంచి యిట్లాబొమ్మలను మన పూర్వులు దేవాలయముల మీద చెక్కించినారని నా యభిప్రాయము.

కపిలేశ్వర పురము, కొప్పిశెట్టి రామారావు.

---

## ఆహ్వాన పత్రిక.

### ఆంధ్రదేశ గ్రామోద్యోగుల తృతీయ మహాసభ.

గోదావరిజిల్లా రాజమహేంద్రవర పట్టమున చింతామణి హాలులో ౧౯౩౧ సం॥రం అక్టోబరు ౨౪ తేది శనివారము ౨౫ తేది ఆదివారముల యందు కంభం గ్రామ మునసభుగారున్ను, మదాసు శాసన నిర్మాణ సభాసభ్యులున్ను, అగు మ॥ రా॥ శ్రీ శ్రీ కొణతం శరభారెడ్డిగారి అధిపత్యము క్రింద జరుపబడును. హెడ్డుకరణం, అసిస్టెంటు కరణం, మునసభు, మనేగార్ గవర్నమెంటు జమీన్ గ్రామములు అను భేదములను పాటింపక మొత్తమున గ్రామోద్యోగుల హక్కు వేతన గౌరవాభివృద్ధి కరములగు పెక్కు విషయములు చర్చింపబడును కావున ఆంధ్రదేశ మందలి గ్రామోద్యోగులును అభిమానులున్ను తప్పక దయచేయ ప్రార్థన.

### సన్మాన సభాధ్యక్షులు.

మానుకొండ గంగరాజు గ్రామ మునసభు ఊలపల్లి
తక్కెళ్ళపాటి వీరాజు కరణం బిక్కవోలు
బిక్కని వెంకటరత్నం చౌదరి ఆంధ్రదేశ గ్రామోద్యోగ స్థాయిసంఘాధ్యక్షుడు (చోడవరం.)

### కార్యదర్శులు.

భావరాజు వీరశంకరం కర్ణం అద్దంపల్లి
చిట్టూరి వెంకట నరసింహం గ్రామ మునసభు కూళ్ళ
పబ్బిశెట్టి సుబ్బిరెడ్డి గ్రామ మునసభు కొంకుదురు
ముత్తారెడ్డి జానికిరామయ్య జమీందారి గ్రామ మునసభు పందలపాక
మల్లెపూడి జానికిరామయ్య చౌదరి, గ్రామ మునసభు పేకె.

---




## ఫౌంటెన్ కలము.

1. "బ్లాకు బర్డు" ఫౌంటెన్ పేనా, 12 ct బంగారు పాళీతో రు. 2-10-0
2. "హారు వేరు" ,, 14 ct ,, 2-8-0
3. "శ్వాన్" ,, 14 ct బంగారు పాళీతోకలది. ప్రశస్తమైనది 5-0-0
4. "వాటరుమెన్ ఐడియల్" ఫౌంటెన్ పేనా 14 క్యారట్ల బంగారు పాళీ కలది. మిక్కిలి నాణ్యము 7-0-0
5. "ప్రిమియరు" ,, 14 ct బంగారు పాళీతో ,, 5-0-0

కలములు వి. పి. గా పంపబడును. వ్రాయునపుడు, సన్నపుపాళీ కావలెనో, ముదుగుపాళీ కావలెనో వ్రాయవలయును. మేము మంచి కలములను చక్కగా పరిశోధించి చూచిన పిమ్మటనే పార్సెలు ద్వారా పంపుదుము. కావున, దూరమునందున్నవారు నమ్మకము కలిగి బంగీలద్వారా వారికి కావలసిన కలములు తెప్పించుకొనవచ్చును. వలయువారు ఈక్రింది అడ్రెసునకు వ్రాసికోవలెను.

యమ్. హెచ్. రావు అండు సన్సు, తపాలాపెట్టె నెం. 29, కాకినాడ.

## కేసరి—రత్నత్రియము.

### లోధ్ర.

గర్భాశయ రోగనివారిణి.

స్త్రీలకు గలుగు బుతుశూలు, బహిష్ఠ కాకుండుట, అకాల బహిష్ఠి, మైల జాస్తిగాను, తక్కువగానుపోవుట, సుతుమరోగము, సంతానహీనత, రక్తహీనత, మలబద్దకము, సూతికావాతము, కీళ్ళ నొప్పులు, అరికాళ్ళు, అరచేతులు మంట మొదలగు స్త్రీ మన్మ వ్యాధులను కుదుర్చును. 24. మాత్రలు రు. 5. 12 అవున్సుల బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

### అమృత.

రక్తశుద్ధి ద్రావకము.

ఇది రక్తహీనత, మలబద్ధకము, అజీర్ణము, కీళ్ళనొప్పులు, సోమరితనము, మేహవ్రణములు, సుఖసంకటములు, నిస్పత్తువ, కడుపుబ్బు మంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతి సుఖమునకు తేజస్సును యిచ్చును. 24. అవున్సులు రు. 5. 12 అవున్సుల బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

### అర్క.

సర్వజ్వర నివారిణి.

వాత, పిత్త, కఫ, విషమ, సన్నిపాతకొండ, మన్య నమస్త జ్వరములు జ్వరబిళ్ళ విషపడిశ మహాశ్చర్యముగ కుదుర్చును. 6 అ రు 2-8-0; 3 అ రు 1-8-0; 1 అ 0-8-0.

కేసరికుటీరం, ఆయుర్వేద ఔషధశాల.
ఎగ్మోర్, మదరాసు.

# P. SUBBAROY.

**Ayurvedic Pharmacy,**

*Sri Venkatesa Perumal koil Sannithy,*

TANJORE.

# పి. సుబ్బరాయి.

ఆయుర్వేద ఔషధశాల,

శ్రీవెంకటేశ పెరుమాళ్ళు సన్నిధి, తంజావూరు.

ఏలిక పాము మందు,

41. పేగులలోనుండు యెటువంటి కల్మషములున్ను బయలు పరచి ఏలుక పామువల్లన గలుగు యావత్తు బాధలున్ను నివారణ చేయును. దేహారోగ్యము నిచ్చును. ఏలుక పాములు కడుపులో యుండి అడుగు కడుగు బళుపు ఆకలిబాధ అపరిమితమైన ఆకలి వలె తోచుట, భోజనం చేసిన వెనుక కడుపునొప్పి, విరోచనం కావడం, నోరుదుర్గంధం, వాంతి, ఆరోచనంగా యుండడం, జ్వరం, తలనొప్పి, ముక్కులోను ఆసనములోను మంట, నోటిలో చేపునట్టి నీరు, నాలుక యెండిపోవుట, కొంతసమయం జలబాధ చిక్కు, కొంతసమయం జలబాధ విరోచనం కావడం, గర్భములో కల్మషముచే కలుగు నొప్పులు, ఏలుక పాములవలన గలుగునటువంటి నొప్పులు సర్వానికిన్ని యీమందు గుణపరుచును.

వెల సీసా 1—కి అణాలు 10.

1 మొదలు 12 సీసాలవరకు పంపడమునకు వి. పి. ఖర్చు అణాలు 8 ప్రత్యేకము.

బొల్లికి మందు.

పైన పూయవలసినది. ఒక వారము వాడిన తప్పక గుణమిచ్చును. మంటయుండదు. మెల్లగా పనిచేయును. అన్ని తత్వములను సరిపడును. ఒక సీసా ఖరీదు రు 2—0—0. 1 మొదలు 3 సీసాలవరకు వి. పి. చార్జి 8 అణాలు అధికము. మావద్ద దొరకు ఆయుర్వేద ఔషధముల యొక్క కేటలాగు కోరువారికి ఉచితముగా పంపబడును.

# అమృతాంజనము.

## సుందరమైన 1921 ఉపయోగమైన

## క్రొత్త క్యాలండరు

విక్రయమునకు సిద్ధముగనున్నది.

క్యాలండరు వెల 1 కి 0=4=0 వి. పి. ఖర్చులు సహా 0=6=0

వెంటనే వ్రాసుకొనవలయును.

| తామర తైలము | పండ్లపొడి | మోహినీ తైలము |
|---|---|---|
| డబ్బి 1 కి, 0=6=0 | డబ్బి 1 కి, 0=2=0 | సీసా 1 కి, 0=12=0 |

## అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.

దగ్గు, శైత్యము, పడిశము, రొమ్ము పడిశము, తలనొప్పి, వాయునొప్పులు, పోట్లు, బెణుకులు, బిళ్లలు, మొదలగు నొప్పులకు దివ్యామృతము.

చక్కని డబ్బితో సహా వెల రూ. 0-10-0. డజను 1 కి రూ. 6-0-0 పోస్టు ఖర్చులు వేఱు.

---

## అమృతాంజనము డిపో,

౧౦౯, ఫోరిరోడ్డు, ఫోర్టు, బొంబాయి, ౬, తంబుశెట్టివీధి, మదార్సు.

---

## వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులుగారి

## అమృతామలక తైలము.

శిరస్సును కండ్లను సర్వదా కాపాడును. అన్నివిధ శిరోరోగములను బోగొట్టును. పార్శ్వనొప్పులను దూరము జేయును. కణతనొప్పులను నిర్మూలము జేయును. పీనసరోగుల రాసిస్వము. మెదడుకు బలము కలుగజేయును. కర్ణరోగములను నశింపజేయును. కండ్లకు చలువజేయును. అపస్మారముల దూరము జేయును. తలనరములకు బలమునిచ్చును. నేత్రరోగములకు హితము. మూర్ఛలను బోగొట్టును. తలచుండును బోనణచును. వెంట్రుకలను నెరయకుండ జేయును. వెంట్రుకలను పట్టుకుంచువలె పెంచును. నెరసిన వెంట్రుకలను నలుపుజేయును. యోచన జేయువారికి మిక్కిలి హితకరము. మాడుపోట్లను నిర్మూలము జేయును. విద్యార్థులకు సర్వదా హితము. చర్మరోగులకు మంచిజేయును. అలమంటలను మాన్పును. అధికనిద్రను తగ్గించును. నిద్రలేమిని బోగొట్టును. దీని గుణములు అనుభవజ్ఞులకు తెలుసును.

వెల బుడ్డి 1-కి రూ 1—0—0. ప్యాకింగు పోస్టేజి ప్రత్యేకము. క్యాటలాగు ఉచితము.

తంతి విలాసము.
పండిత్ మదరాసు. } ఆయుర్వేదాశ్రమం, 41, ఆచార్పన్ వీధి, జి. టి. మదరాసు.

Reg. No. M. 1094.
The Dharma Sadhani, Cocanada.

Printed & Published at the Dharma Sadhani Press Cocanada, by the Editor, K. Hanumanta Rao.

To M. R. Ry. V. P. Rs. As.

61 Jayanti Gaganna garu B. A. ...

RAJAHMUNDRY
INDIA POSTAGE